

# కనువిప్పు

ప్రిన్సిపాల్ శకుంతల సంధ్యవేళ కాకినాడ రోడ్డమ్మంట షికారుకి వెళ్ళింది. రోడ్డుకిరు ప్రక్కలా నున్న తోటల్లోంచి చల్లగాలి వీస్తోంది. ఆకాశం సూర్య భగవానుని అరుణ కాంతులు నింపుకుని ఎర్రని కంచి పట్టుచీర కట్టుకున్న పెళ్ళికూతురిలా వుంది.

శకుంతల వృక్షశాస్త్రంలో పరిశోధనచేసి పి.హెచ్‌డి. తెచ్చుకుంది. మంచి టీచరని, పరిపాలనా దక్షతగల ప్రిన్సిపాలని పేరు తెచ్చుకుంది. చెట్లు, వాటి ఆకులను శ్రద్ధగా పరిశీలించటమంటే మంచి ఆసక్తి వుంది. కుడి వైపు తోటల్లోని చెట్లను పరిశీలించేందుకు రోడ్డు నుంచి మూడు ఫర్లాంగులు తోటలోకి ప్రవేశించింది. సంచిలో తనకవసరమైన ఆకులను కోసి వేస్తోంది. కాలేజీకి తీసుకు వెళ్ళి వాటిని మైక్రోస్కోప్‌లో పరీక్షించి నోట్సు రాస్తుంది.

ఒక ఆకుని చూసి ముచ్చట పడింది. దానిని కోసేందుకు ఆగి చెయ్యి చాపింది. చాపిన చెయ్యి అలాగే ఉండి పోయింది. ఒక స్త్రీ ఆర్తనాదం దగ్గరగా వినిపించింది.

కేక వచ్చిన వేపుకి అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళింది. ఒక అరగంటలో సూర్యాస్తమయం అవుతుంది. నీడలు పెద్దవవుతున్నాయి.

కుడివైపు కొద్ది దూరంలో ఎవరినో కొట్టిన శబ్దం. తరువాత బట్ట చిరిగిన శబ్దం.

అటువైపుగా మెల్లగా వెళ్ళి, ఒక పెద్ద చెట్టు వెనుక నిలబడి కనుపించిన దృశ్యం చూసి అవాక్కై అయింది. ఏం చెయ్యడానికీ తోచలేదు.

సుమారు యాభై అడుగుల దూరంలో కాలేజీ హాస్టలులో పని చేస్తున్న సీత ఎవడితోనో పెనుగులాడుతోంది. సీతకి ఇరవై అయిదేళ్ళు. భర్త పోయి రెండేళ్ళయింది. చామనఛాయగా ఉంటుంది. పదే పదే చూడాలనిపిస్తుంది. నల్లటి గుండ్రని కళ్ళు అందానికి నిర్వచనాన్ని పలుకుతాయి. నిండైన బిగుతైన వక్షం చాలా మంది స్త్రీలకి అసూయ కలుగ చేస్తుంది. పొడుగ్గా, దృఢంగా కాళ్ళూ, గుండ్రటి బంతుల్లా పిరుదులూ, సన్నని నడుం సీతకి ఒక విశిష్టతని కలుగ జేస్తాయి. భర్తపోయి మూడేళ్ళైనా నీతిగా బ్రతుకుతోంది.

నిప్పులాంటి మనిషని పేరు తెచ్చుకుంది. డబ్బు ఆశ చూపి ఆమె సౌందర్యాన్ని అనుభవించుదామనుకున్న పురుష పుంగవులకి నిరాశ ఎదురైంది. ఒకసారి కాలేజీ పనిమీద ఇంటికి వెళ్ళినప్పుడు హెడ్‌క్లర్క్ చెయ్యి పట్టుకుని తనవైపు లాక్కున్నాడు. దగ్గరకు వెళ్ళి నవ్వుగానే వెళ్ళి చెంప మీద గట్టిగా వాయించింది. అతడు కాలేజీలో మొహం చూపించలేక రెండు నెలలు సెలవు పెట్టాడు. ఇలాంటి మరో కంప్లైంటు వస్తే ఉద్యోగం పూడుతుందని గట్టిగా వార్నింగు ఇచ్చింది శకుంతల.

వాడెవడో బలంగా ఉన్నాడు. సీతను వెనుక నుంచి గట్టిగా పట్టుకున్నాడు. సీత శక్తి కొలదీ పెనుగులాడుతోంది. రవిక చిరిగి పోయింది. నిండుగా నగ్నంగా వక్షాలు కనిపిస్తున్నాయి. వాడు రెచ్చిపోయి సీతను క్రింద పడవేశాడు. తన రెండు కాళ్ళతోటీ సీత కాళ్ళను నొక్కిపట్టి ఉంచాడు. ఒక చేత్తో సీత వక్షాల అందాన్ని చూస్తున్నాడు. సీత వాడి మొహాన్ని రక్కింది. అయినా వాడు తనపట్టు వదల్లేదు.

వాడు సీత చీరముడి విప్పాడు. సీత నగ్నత్వం వాడిని పిచ్చివాడిని చేసింది. వాడు రెడీ అయ్యేందుకు కొంచెం లేచాడు. వాడి కేసి సీత చిరునవ్వు నవ్వింది. వాడిపని సులభం అయినందుకు మహదానంద పడ్డాడు. సర్దుకుని సీత నాక్రమించుకు నడుం పైకెత్తాడు.

కొందరు లెక్చరర్లను చూసి సీత గోళ్ళను పెంచుకుంది. ఈ ఆపద సమయంలో మంచి ఆలోచన తట్టింది. బలాన్నంతా కూడ తీసుకుని ఇద్దరి మధ్యగా చేతిని పోనిచ్చి వాడికేసి చూసి తిరిగి నవ్వింది. వాడి జాగ్రత్త సడలగానే వాడి ఛాతీ నుంచి కడుపుదాకా గోళ్ళతో గుచ్చి పీకింది. వాడు గట్టిగా 'అమ్మా' అని అరిచి సీతమీంచి లేచి ప్రక్కకి పడ్డాడు. బాధతో గిలగిల్లాడాడు. అనుభవిద్దామనుకున్న తీయటి సుఖం తీవ్రమైన బాధగా మారింది. అలాగే పడి వున్నాడు. లేచేందుకు ప్రయత్నం చెయ్యకుండా.

ఈ అవకాశాన్ని సీత వృథా పోనియ్యలేదు. ఒక రాత్తో వాడి నుదుటి మీద గట్టిగా కొట్టి చీరను వొంటినిండా కప్పుకుని శకుంతల ఉన్నవేపుకి పరుగెత్తింది. సీతను శకుంతల సాదరంగా కౌగలించుకుని తన కార్లో ఇంటికి తీసుకు వెళ్ళింది. సీతకు జాకెట్టు ఇచ్చింది. స్నానం చేయించి ఆ రాత్రికి తనింట్లోనే ఉంచుకుని ఉదయాన్నే ఇంటికి పంపింది. ఇంటికి పంపుతూ ''సీతా, నువ్వు నిజంగా సీతామ్మదారివేనే. నిన్ను చూసి పెద్దవాళ్ళు కూడా సిగ్గు పడాలి. ఈ సారి సాయంత్రం నిర్జన ప్రదేశంలోకి ఒంటరిగా వెళ్ళకు'' అలా అంటూంటే

డి. వెంకటరావు

# ఇద్దరు స్త్రీల అంతరంగ మథనం




ఆవిడ మొహాన్ని అభిమానం, గౌరవం ఆక్రమించాయి.

ఈ సంఘటన ప్రిన్సిపాలు శకుంతల హృదయ ఫలకంపై చెరగని ముద్రను వేసింది. సీతకి మనస్సులో వెయ్యి జోహారులర్పించింది. కోరికలు విజృంభించే వయస్సులో, సెక్సు సుఖం ఒకసారి అనుభవించి విధి వశాత్తూ మూడేళ్ళ నుంచీ దానికి దూరంగా వుంటూన్న సీతలో ఇంతనీతి ఉందా? తన్ను వాంఛించిన వాడు అందగాడే; డబ్బు వున్నవాడిలా వున్నాడు. ఐనా సీతవాడి అందాన్నీ, డబ్బునీ గడ్డి పరకగా చూసి వాడితో మాన సంరక్షణార్థం హోరా హోరీ పోట్లాడి విజయం సాధించింది. సీతకి చదువులేదు. కాని సీతకే సంస్కారం వుందేమో. సంస్కారం అంటే నాగరికతతో వచ్చే పై మెరుగులు కాదేమో!

తనకి విద్య వుంది; మంచి పదవి, దానితో వచ్చే గౌరవం వుంది ఈ నాటి వరకూ సంస్కారం కూడా

వున్నదనుకుంటోంది. తోటలో సీత పోరాటం చూసి కనువిప్పు కలిగింది.

తమది మంచి గౌరవ ప్రతిష్టలున్న కుటుంబం. ఇరవై ఏళ్ళ వయస్సులో తను అంగీకరిస్తే పెళ్ళి అయ్యేది. పెద్దవాళ్ళు ఈడూ జోడూ కలిసిన బావకిచ్చి పెళ్ళి చేద్దామనుకున్నారు. తనకంటే ఛాయ తక్కువని తను వద్దంది. ఆ వయస్సులో భర్త నవమన్మధునిలా సినీ హీరోలా వుండాలని ఏవేవో ఊహలుండేవి. తరువాత, చదువూ, రిశెర్చి, ఉద్యోగాల్లో నిమగ్నమై వివాహానికి దూరమైంది.

ఇప్పుడు ముప్పైఐదేళ్ళు నిండాయి. రెండో పెళ్ళి వాళ్ళు తప్ప ఎవరూ ముందుకు రావటంలేదు తనను చేసుకోవటానికి. వాళ్ళు కూడా తన డబ్బు, పదవిని చూసి.

కాని కోరికలు తమ విధులను క్రమం తప్పకుండా నిర్వర్తిస్తున్నాయి. ఆధునిక శాస్త్రజ్ఞులు మానవుని ప్రాథమికావసరాలైన తిండి, బట్ట, వసతులకి సెక్సు సంతృప్తిని కూడా చేర్చారు.

ప్రస్తుత వాతావరణంలో ఈ కోరికలను జయించటం ఎవరికి సాధ్యం? ఏ సినిమా చూసినా సెక్సు వాంఛను రేకెత్తించే దృశ్యాలే. ఏ పుస్తకం తీసినా సెక్సు అనుభవం వర్ణనలే. మొన్న ఒక ప్రఖ్యాత రచయిత్రి నవల చదివింది. రెండు పేజీలు మొదటి రాత్రి అనుభవం వర్ణన వివరంగా వ్రాసింది. ఆ రెండు పేజీలూ బాగా అండర్లైను చేయబడి వున్నాయి. అది కొత్తగా వచ్చిన పుస్తకం మార్జినులో 'చాలా బాగుంది' 'ఎంత బాగా వ్రాసింది' అని రిమార్కు లున్నాయి. లైబ్రరీ రిజిస్టరు చూస్తే ఆ కొత్త పుస్తకం తనకంటే ముందుగా ఎకనామిక్స్ లెక్చరర్ తీసికుంది. ఆవిడ రిమార్కుల కెదురుగా ఆ యువకుడు తన నూతన వధువును ఎలా వివస్త్రను చేసి, ఆమె నగ్నత్వాన్ని తనివితీరా అనుభవించాడో వివరంగా ఆ ప్రసిద్ధ రచయిత్రి వ్రాసింది!

మొన్న 'సత్య కథలు' పత్రిక చదివింది. దాంట్లో పదిహేనేళ్ళ వయస్సున్న లలిత ఇంట్లో పెద్దవాళ్ళు లేనప్పుడు మేనత్త కొడుకును బాగా కవ్విస్తుంది. అతను గదిలో చదువుకుంటున్నప్పుడు నీళ్ళు పోసుకొని తువ్వాలు చుట్టుకుని బీరువా తీస్తుంది బట్టల కోసం. ఆ తియ్యటంలో తువ్వాలు క్రింద పడేటట్లు చేస్తుంది. అతడు ఆశ్చర్యాన్నుంచి తేరుకునే లోపల అతడిని వాటేసుకుని మంచం మీద పడేస్తుంది. అతడు ఎలా చెయ్యాలో తెలియక అవస్త పడుతూంటే తనచేత్తో సహాయపడి అతని చేత్తో పని పూర్తి చేయిస్తుంది.

ఈ కథ చదివిన రాత్రి ఎంత ప్రయత్నం చేసినా నిద్ర రాలేదు. వొంట్లోంచి ఏవో పొగలూ, సెగలూ. తను మాత్రం ఎందుకు దూరం అవాలి ఈ సుఖాన్నుంచి? యుక్త వయస్సులో పెండ్లిని నిరాకరించి నందుకు ఇంత కఠినమైన శిక్షా?

సమాజం తన కఠోర నియమాలతో స్త్రీలను వివాహానికి దూరం చేసింది. సమాజం ఆమోదించే పద్ధతిలో వాంఛలను తీర్చుకోవటం, అదే సమాజం ఏర్పరచిన నిబంధనల వలన సాధ్యం కానప్పుడు ఆ సమాజం ఏర్పరచిన నీతికి ఎందుకు కట్టుబడి ఉండాలి? కొంచెం ధైర్యం చేసిన వాళ్ళు తమ కోరికలు తీర్చుకుంటూ పేరు ప్రతిష్టలకి భంగం వాటిల్లకుండా జీవించటం లేదూ?

తనలాంటి అందం, మోహం వున్న వాళ్ళు ఆ సుఖానికెందుకు దూరంగా వుండాలి?

ఒక నిశ్చయాని కొచ్చింది.

ప్రక్కింటి రాఘవరావుగారికి లెటర్ రాసింది. మంచి అందగాడు, రెండు చేతులతోటి సంపాదిస్తున్నాడు. భార్య పక్షవాతంతో మంచం మీంచి లేవలేదు. తమిద్దరి పరిస్థితీ ఒకటే. తను వివాహం లేక సుఖపడలేకుండా ఉంది; అతడు వివాహమైనా నాలుగేళ్ళనుంచీ కోరికలు తీర్చుకోలేకుండా ఉన్నాడు. తనంటె మంచి ఆరాధన వుంది. అతనితో స్నేహం ఏర్పడింది. అతనితో ఏ సంకోచం లేకుండా మాట్లాడుతుంది. తండ్రిపోయిన తరువాత సవిత తమ్ములతో ఆస్థి విషయమై వచ్చిన తగాదాలో తనకు సహాయపడి తనకు నష్టం రాకుండా చూశాడు. తన ఆస్థి వ్యవహారాలు అతడే చూస్తూంటాడు.

ఒక వారం క్రితం అతని ఆఫీసుకి వెళ్ళినప్పుడు "వేసవి సెలవుల్లో ఊటీ వెడదామా" అని అడుగుతే తనేం చెప్పలేదు. అతను మౌనం అంగీకారం అనుకుని మంచి హోటల్లో రెండు గదులు బుక్ చేశానని ఫోన్లో చెప్పాడు. సత్య కథలో చదివిన శృంగార కథను చదివాక తనూ వస్తూన్నట్లు ఫోన్లో చెప్పింది.

ఆ రాత్రి కలలో రాఘవరావు కౌగిట్లో ఏం సుఖం అనుభవించింది. ఆ మాటల తియ్యదనం, ఆ అంతులేని చిలిపి చేష్టలలో నలిగి పోవటం!

వాస్తవం ఇంకెంత మధురంగా ఉంటుంది!

రెండు రోజులు పోయాక ప్రయాణం అనగా మాన సంరక్షణార్థం తోటలో సీత సలిపిన పోరాటం చూసింది. "దొరికితేనే దొంగ" అనే సిద్ధాంతంలో సీతకు విశ్వాసం లేదు.

శకుంతల ఊటీ వెళ్ళలేదు. రాఘవరావు స్త్రీల చపలచిత్తాన్ని తిట్టుకున్నాడు. ●

---

ఈ కథా రచయిత శ్రీ డి. వెంకటరావు సెప్టెంబర్ 23న స్వర్గస్థులైనారు. అయితే ఆయన అమితంగా ఆరాధించే చలం గారికి ఈ కథని అంకితం చేయమని వారి కుమారులు శ్రీ డి. రామమోహనరావు వ్రాశారు.

---

## శేషేంద్రజాలం

దేశం మనిషిని పట్టించుకోనంత కాలం
నేను అజ్ఞానంలో జలక్రీడ లాడాను
జ్ఞానం ఆలస్యంగా పొందాను
దేశం నిన్ను ఈనాడు దవడల్లో చేర్చుకుని
నములు తుంటే—నీకు
చిన్నతనంలోనే ముసలితనం వచ్చింది

** ** **

రోజూ నా కష్టాల్ని టేబిల్ మీద పరచి
లెక్క పెట్టుకుంటాను
ఏం చెయ్యాలో తోచక మళ్ళీ
అలమారులో పెట్టుకుంటాను
నా కళ్ళకు నక్షత్రాలు కనిపించవు
చంద్రుడు కనిపించదు
నా కష్టాలకు అంతు కనిపించదు

—శేషేంద్ర

